
# కపట కాంగ్రెస్‌ను తరిమికొట్టండి

## తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి


ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని ఆశీర్వదిస్తున్న మహిళలు

తాండూరు, నవంబర్ 5: ప్రజలను మోసం చేసే కపట కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తాండూరు నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచార సమావేశంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, భార్య ఆర్తిరెడ్డి తాండూరు పట్టణంలో ప్రచారం చేయగా తల్లి ప్రమోదినీదేవి యాలాల మండల పరిధిలోని గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల వేళ వచ్చే ప్రతిపక్షాల వలసవాదులను ప్రజలు నమ్మొద్దని సూచించారు. 60 ఏండ్లలో చేయని అభివృద్ధిని తొమ్మిదిన్నర ఏండ్లలో చేసి చూపించామని తెలిపారు. తాండూరు నియోజకవర్గంలో రూ.1672.49 కోట్లతో అభివృద్ధి, రూ.1648.12 కోట్లతో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దళారుల రాజ్యం మళ్లీ వస్తుందన్నారు. మరచిపోయి కూడ కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేయరాదని సూచించారు. భార్య ఆర్తిరెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం నిత్యం పరితపించే బీఆర్‌ఎస్‌కు ప్రజలు ఓటేసి పట్టం కట్టాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇట్లనే కొనసాగాలంటే కారు గురుకు ఓటేయాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తు చేశారు. ప్రమోదినీదేవి మాట్లాడుతూ రోహిత్‌రెడ్డి పాలనలో గతంలో ముందెన్నడూ జరగని అభివృద్ధి జరిగిందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే గత పథకాలను అమలు చేస్తూ ఎకరానికి రూ.16 వేల రైతు బంధు, సౌభాగ్యలక్ష్మి పేరుతో పేద మహిళలకు రూ.3000, రూ.400లకే వంటగ్యాస్, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా సౌకర్యం, కేసీఆర్ ఆరోగ్యరక్ష ద్వారా వైద్య చికిత్సలకు రూ.15 లక్షలు, రేషన్‌పై సన్నబియ్యం, అర్హులైన వారికి రూ.5016 ఆసరా పెన్షన్లు, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు, స్వశక్తి మహిళా గ్రూపులకు భవనాలతో పాటు పలు పథకాలను అమలు చేసి ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో గులాబీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


ఇంటింటి ప్రచారం చేస్తున్న రోహిత్‌రెడ్డి సతీమణి ఆర్తిరెడ్డి



దేవనూరులో ఇంటింటి ప్రచారం చేస్తున్న ప్రమోదినీదేవి

# మరోసారి ఆశీర్వదించండి

- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు మోసపోవద్దు
- వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్


యాచారంలో నిర్వహించిన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనంద్.

మర్పల్లి, నవంబర్ 5 : కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు మోసపోవద్దని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు.ఆదివారం బంట్వారం మండలంలోని నూరుల్లపూర్, సుల్తాన్‌పూర్, యాచారం, మాలసోమారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల కోసం ఎన్నో పథకాలు అందిస్తున్నదని గుర్తుచేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మంచి నీటి కోసం మహిళలు చాలా ఇబ్బందులు పడేవారని, సీఎం కేసీఆర్ గుర్తించి గ్రామీణ ప్రాంతాలకు మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికి నల్లా కనెక్షన్ ద్వారా మంచి నీటిని అందించడంతో సమస్య తీరిందన్నారు. తెలంగాణలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంటు అందిస్తుంటే పక్కన ఉన్న కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గంటల కరెంటు అందిస్తున్నదన్నారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. ఇతర పార్టీల వారు చెప్పిన మాటలకు మోసపోవద్దన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రాంచంద్రరెడ్డి, వైస్ చైర్మన్ సుధాకర్‌గౌడ్, ఎంపీటీసీ శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచులు బలవంత్‌రెడ్డి, నర్సింహులు, ఉపసర్పంచులు ఖలీం, యాదమ్మ, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాములు యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లేశం, సీనియర్ నాయకులు బలవంత్‌రెడ్డి, రవి, సంజీవరెడ్డి, హన్మంత్‌రెడ్డి , కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే ఆనంద్‌కు స్వాగతం పలుకుతున్న బీఆర్‌ఎస్ శ్రేణులు..

# వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

బషీరాబాద్, నవంబర్ 5: అంతరాష్ట్ర సరిహద్దు గుండా రాకపోకలు సాగించే వాహనాలను కట్టుదిట్టంగా తనిఖీలు చేయాలని ఎన్నికల పరిశీలకుడు రత్నాకర్ చెక్ పోస్టులో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సూచించారు. మండల పరిధిలోని మైల్వార్, ఇందర్‌చేడ్, నవాంధ్గి గ్రామాల్లో ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర చెక్ పోస్టులను తన బృందంతో కలిసి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా విధుల్లో సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరగడానికి అన్ని విధాలుగా అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులో మద్యం, డబ్బు సరఫరా కాకుండా కట్టుదిట్టంగా వాహనాలను తనిఖీలు చేయాలని సూచించారు. డబ్బులు, మద్యం తరలిస్తున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారులకు వెంటనే సమాచారం అందించాలన్నారు. తనిఖీల్లో తాండూరు రూరల్ సీఐ రాంబాబు, ఎస్సై వేణుగోపాల్‌గౌడ్, ఎంపీడీవో రమేశ్ పాల్గొన్నారు.

### కొత్లాపూర్ చెక్‌పోస్టును సందర్శించిన అడిషనల్ ఎస్పీ

తాండూరు రూరల్, నవంబర్ 5 : అంతరాష్ట్ర చెక్‌పోస్టును ఆదివారం వికారాబాద్ అడిషనల్ ఎస్పీ రవీందర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ చెక్‌ఫోస్టు వద్ద నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. కర్నాటక నుంచి మద్యం, డబ్బు, మత్తు పదార్థాలు రాకుండా పకడ్బంధీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ రాజు, కరణ్‌కోట ఎస్సై మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

## అభివృద్ధికి ఓటెయ్యండి: ఎమ్మెల్యే


ఏక్‌మామిడిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

నవాబుపేట,నవంబర్ 5: బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచార కార్యక్రమం మండల పరిధిలోని గ్రామాల్లో జోరుగా సాగుతున్నది. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య ఏక్‌మామిడి, కేశవపల్లి తండా, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో ప్రచారం చేశారు. మ్యానిఫెస్టోను ఇంటింటికీ పంచుతూ గెలిపిస్తే అమలు చేసే అంశాలను ఓటర్లకు వివరించారు. సీఎం కేసీఆర్ అమలుజేస్తున్న అభివృద్ధి, సంక్షేమం గూర్చి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బందయ్యగౌడ్, పీఏసీఎస్ రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్, సర్పంచులు రఫీ, రత్నం, సుధాకర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి, మీనాపల్లి ప్రమీళ, నేతలు మల్లారెడ్డి, రంగారెడ్డి, శాంతికుమార్, ప్రకాశం, ఖదీర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌కు సబ్బండ వర్ణాల మద్దతు

తాండూరు, నవంబర్ 5: నియోజకవర్గంలోని సబ్బండ వర్ణాల ప్రజలు బీఆర్‌ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్నారు. ఆదివారం నియోజక వర్గంలోని పలు కుల, ప్రజా సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రెడ్డి సంఘం, స్వర్ణకారుల సంఘం, సెంట్రింగ్ కార్మిక సంఘంతో పాటు పలు సంఘాల ప్రతినిధులు రోహిత్‌రెడ్డికి స్వచ్ఛందంగామద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ తాండూరులో అన్ని కులాలకు భవన నిర్మాణాలకు కృషి చేస్తామన్నారు. పేద విద్యార్థులకు ఆర్థిక సహాయంతో పాటు ప్రజలకు అత్యవసరమైన అవసరాలు తీరుస్తామని హామి ఇచ్చారు. మంచి మనస్సుతో 'కారు' గుర్తుకు ఓటు వేసి మళ్లీ గెలిపిస్తే తాండూరు నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలకు మరింత సేవ చేస్తానని తెలిపారు.

## ప్రచారానికి రావాలని కాసానికి ఆహ్వానం



తాండూరు, నవంబర్ 5: ఇటీవల బీఆర్‌ఎస్‌లో చేరిన బీసీ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను తాండూరు బీసీ సంఘం ప్రతినిధులు ఆదివారం హైదరాబాద్‌లో కలిశారు. తాండూరు బీఆర్‌ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డి తరఫున ప్రచారానికి రావాలని కోరారు. బీసీ సంఘం రోహిత్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు ఇస్తుందని తప్పని సరిగా బీఆర్‌ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం ప్రతినిధులు రాజ్‌కుమార్, షకూర్, వెంకటేశ్, రమేశ్, రాము తదితరులున్నారు.

## బీఆర్‌ఎస్‌లోకి కాంగ్రెస్, బీజేపీ నాయకులు..



ధారూరు, నవంబర్ 5: మండల పరిధిలోని గురుదొట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు అనంతయ్య, శేఖర్, నరేశ్, వెంకటయ్య, అంజయ్య, నర్సింహులు, బాలరాజు, కృష్ణ, హనుమంతు, శివకుమార్, సాయన్న, శాంతప్ప ఆదివారం బీఆర్‌ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కావలి అంజయ్య, పార్టీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, నాయకులు వెంకటయ్య, విజయ్‌కుమార్, దశరత్, రాజేందర్ రెడ్డి, శంకర్, బాలునాయక్ పాల్గొన్నారు.